# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

SEPTEMBER - 2009

సంవత్సర చందా రూ. 50/-

# బైబిల్ లెక్చర్ షిప్

## Bible Lectureship, Kakinada

సమయం : 2009 డిశంబరు 1-4 వ తేదీవరకు
ఉదయం 10:00 గంటలకు,
మధ్యాహ్నం 3:00గంటలకు
సాయంత్రం 6:00 గంటలకు

స్థలము : సత్యవాణి-క్రీస్తుసంఘము
7-9-35 సాంబమూర్తి వీధి
కుళాయి చెర్వుఎదురుగా
కాకినాడ - 533 004.

ప్రసంగీకులు : క్రీస్తు సంఘములలో పేరు గాంచిన ప్రఖ్యాత అంతర్జాతీయ సువార్తికులు మరియు స్వదేశ సువార్తికులు.

వసతి, భోజనం : ఉచితం; మొదట్లో 20/-రూ॥లు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించ వలెను.

మీరు కుటుంబ సమేతముగా రావచ్చును.దారిఖర్చులుఎవరికి వారే భరించవలెను. మీరువచ్చి ఆత్మీయముగా మేలు పొందండి.అందరికీ ఆహ్వానము! అందరికి స్వాగతం!!

☎ :0884-2363722
2363697

రిక్కీ గూటం &
జాషువా గూటం
డైరెక్టర్

# సత్యవాక్యం

# THE WORD OF TRUTH


P.o. Box-80, Kakinada, A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**


*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి ౩౦ | సెప్టెంబర్ ౨౦౦౯ | సంచిక - ౨


## కృప ద్వారా విశ్వాసము వలన రక్షణ
(Salvation by Faith and Grace)

యేసుక్రీస్తు సిలువపై చనిపోయిన నాటినుండి యున్న ప్రజలందరును క్రీస్తు చట్టము క్రిందనున్నవారే. పాతనిబంధన నియమములను పాటించాలని నేడు ఎవరైన ప్రయత్నించుచుండిన యెడల అట్టివారు దేవుని కృపనుండి తొలగిపోయిన వారని బైబిలు చెప్పుచున్నది. “మీలో ధర్మశాస్త్రము వలన నీతిమంతులని తీర్చబడువారె వరో వారు క్రీస్తులో నుండి బొత్తిగా వేరు చేయబడి యున్నారు. కృపలోనుండి తొలగిపోయి యున్నారు” (గలతీ 5:4).

రక్షణ మోషే ధర్మశాస్త్రము వలనగాక, యేసుక్రీస్తు వలన, ఆయన మూలముగా కలుగుచున్నది. క్రీస్తు చట్టమునకు లోబడుజనులందరు విశ్వాసము వలన దేవుని కృపను బట్టి రక్షింపబడుదురు. “ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింప బడెను, కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను” (యోహాను 1:17). అందుకే “మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే”నని అపొ. పౌలు

చెప్పాడు (ఎఫెసీ 2:8).

మనము రక్షింపబడడానికి పాత్రులము కాకపోయినను, దేవుని కృపకు అర్హులము కాకపోయినను దేవుడు మనలను ప్రేమించి రక్షించనెంచు కొన్నారు, మననైతిక సద్వర్తనమును బట్టి రక్షణను సంపాందిచు కొనలేము, గాని అర్హులము కాకపోయినను దేవుడు దానిని మనకిచ్చుచున్నారు. దీనినే దేవుని మహోచితమైన కృపయని మనం చెప్పవచ్చును. మనము రక్షణ పొందితే "ప్రభువైన యేసుకృపచేతనే రక్షణ పొందుదుము" (అపొ.కా. 15:11).

మనలను పాపమునుండి రక్షించు నిమిత్తము దేవుడు తన కుమారుని ఈ లోకమునకు పంపుటలో ఆయన కృప తెలియజేయబడినది. ఈయను గ్రహము పొందు నిమిత్తము మనము చేసిన లేక చేయకలిగిన పుణ్యకార్యములు యేమీలేవు. దేవుడు మనలను ప్రేమించుచున్నాడు గనుక మనయెడల కృపచూపుచున్నాడు. "దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరచు చున్నాడు; ఎట్లనగా మన మింకను పాపులమై యుండగానే క్రీస్తుమనకొరకు చనిపోయెను" (రోమా 5:8). కృపను అనుగ్రహించేవాడు దేవుడే. అందువలన అది మానవునికి ఉచిత బహుమాన మయ్యింది. యిది గొప్పవార్త !!

విశ్వాసము ద్వారా కృపవలన రక్షణ యనుసరికి మానవుడు చేసిన నీతిక్రియలను బట్టి రక్షణను సంపాదించుకొనగలడని యర్థము కాదు. దేవుని ఆజ్ఞలకు లోబడుటకు ప్రోత్సహించే విశ్వాసము అతనికి కావాలి. విశ్వాసమునకు విధేయత చూపించే క్రియలు కావాలి. ఏలయనగా, "క్రియలు లేని విశ్వాసము మృతము" (యాకోబు 2:17).

నాసహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పిన యెడల ఏమి ప్రయోజనము ? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా ? .... విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటిగానుండి మృతమైనదగును.... దేవుడొక్కడే యని నీవు నమ్ముచున్నావు. ఆలాగు నమ్ముట మంచిదే. దయ్యములును నమ్మి వణకుచున్నవి..... మనుష్యుడు విశ్వాసమూలమున మాత్రముగాక క్రియల మూలముగను నీతిమంతుడని యెంచబడును... ప్రాణములేని శరీరమేలాగు మృతమో ఆలాగే క్రియలులేని విశ్వాసము మృతము " అని భక్తుడైన యాకోబు వ్రాసాడు (యాకోబు 2:14-26).

విశ్వాసముద్వారా కృపవలన రక్షణ అన్నప్పుడు, దేవుడు క్రీస్తుద్వారా

అనుగ్రహించే రక్షణను మానవుడు విధేయత చూపు విశ్వాసమును బట్టి అంగీకరించాలి. దేవుడొక బహుమానమును ఉచితముగా అనుగ్రహించు చున్నాడు. గాని దానిని మానవుడు దేవుని చిత్తమునకు లోబడుట ద్వారా అంగీకరించాలి. ఇంకోమాటలో అయనే మొదట మనలను ప్రేమించాడు గనుక, మనము ప్రేమింతుము (1యోహాను 4:19). మరియు అయన యందున్న ప్రేమను బట్టి అయన అజ్ఞలకు లోబడుదుము (యోహాను 14:15). దేవుని ప్రేమను బట్టి అపో.పౌలు పరిచర్యచేయుచు, "నేనేమై యున్నానో అది దేవుని కృపవలననే అయియున్నాను. మరియు నాకనుగ్రహింపబడిన దేవునికృప నిష్ఫలముకాలేదు గాని, వారందరికంటె నేనెక్కువప్రయాసపడితినని" చెప్పగలిగాడు (1కొరింథీ 15:10).

దేవుని అజ్ఞలకు విధేయత చూపుటకు మానవుడు నిరాకరిస్తే అతడు కృపవలన రక్షింపబడలేదు. అయితే ఒకడు దేవునికి లోబడినప్పుడు, దేవుని కృప అతని రక్షణకు వర్తించును.

దేవుడు యదార్ధవంతుడు, నీతి న్యాయములు జరిగించువాడు. "యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము, విస్తారమైన కృపాసత్యములు గల" దేవుడు (నిర్గమ 34:6). మనలో ఎవడును నశించుట అయనకు యిష్టము లేదు. అందువలన మనయెడల దీర్ఘశాంతము కలిగియున్నాడు (2 పేతురు 3:19).

దేవుడు యదార్ధవంతుడు గనుక అయన అజ్ఞలకు లోబడని వారికి గాని, తమ పొరుగువారి యెడల సన్మార్గమున ప్రవర్తింపని వారికి గాని అయన బహుమానమునియ్యడు. అయన యదార్ధవంతుడు గనుక పక్షపాతమేమియు లేకుండ తీర్పుతీర్చును. "పక్షపాతము లేకుండ క్రియలను బట్టి ప్రతివానిని తీర్పు తీర్చువాడు తండ్రి అని మీరాయనకు ప్రార్ధన చేయుచున్నారు గనుక మీరు పరదేశులైయున్నంత కాలముభయముతో గడుపుడి"యని పేతురు చెప్పుచున్నాడు (1పేతురు 1:17). అయన పక్షపాతము లేకుండ మానవులకు తీర్పు తీర్చును. ప్రతిజనములోను అయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని అయన అంగీకరించును (అపో.కా. 10:34,35; రోమా 2:11).

మానవులందరినీ అయన ఒకే రీతిగా తీర్పుతీర్చును. అయనకు ధనికుడని, బీదవాడని పక్షపాతము లేదు. అందరిని అయన చెప్పిన వాక్యమును బట్టి లేదా క్రొత్తనిబంధనను బట్టి తీర్పు తీర్చును.

యేసుప్రభువు ఇట్లు చెప్పారు: "నన్ను నిరాకరించి నామాటలను అంగీకరింపని వానికి తీర్పుతీర్చు వాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను 12:48). భక్తుడైన యోహాను ఇట్లు వ్రాసాడు : "మరియు గొప్పవారేమి, కొద్దివారేమి మృతులైనను వారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడి యుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను; మరియు జీవగ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను; ఈ గ్రంథముల యందు వ్రాయబడి యున్న వాటిని బట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పు పొందిరి... ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని యెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను" (ప్రక 20:12-15). ఎవరైతే మరణ పర్యంతము క్రీస్తు ఆజ్ఞలకు లోబడుచు నమ్మకముగా యున్నారో అట్టివారికి నిత్యజీవ కిరీటమియ్యబడును (ప్రకటన 2:10).

క్రీస్తు చట్టము ఈనాడు వర్తించని వారెవరు లేరు. నీవు ఎవరివైనను సరే క్రీస్తునందు విశ్వాసముంచాలి, నీ పాపముల విషయమై మారుమనస్సు పొందాలి, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది ఆయన ఆజ్ఞలకు లోబడాలి! ఈ ఆజ్ఞలను ఇప్పుడు తప్పించుకొంటే, అంత్యదినమందు నరకాగ్నిని తప్పించుకోలేవు!!

## మానవుడు దేవుని యొద్ద దొంగిలునా ?

(Will a man Rob God?)

"ఇయ్యుడి, అప్పుడు మీకియ్య బడును, అణచి కుదిలించి దిగజారునట్లు నిండుకొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువ బడును" (లూకా 6:38).

మనుష్యుడు దేవుని యొద్ద పలు విధములుగా దొంగిలుచున్నాడని ఈ పాఠములో మనం తెలిసికొనబోవుచున్నాము.

మాలాకీ గ్రంథములో దేవుడు తన ప్రజలపై అనేక నేరారోపణలు చేసారు. వారు దేవుని నామమును నిర్లక్ష్యము చేసారు. ఆయన బలిపీఠము మీద అపవిత్రమైన భోజనము నర్పించారు. గ్రుడ్డిదానిని, కుంటిదానిని,

రోగము గల దానిని బలిగానర్పించారు. దేవుని నామమును అపవిత్రపరిచారు. వారి మాటల వలన ఆయనను విసిగించారు. దేవుని ఆజ్ఞను అలకించుటకు నిరాకరించారు. వారు దేవుని యొద్ద దొంగిలించారు. "మానవుడు దేవుడు యొద్ద దొంగిలునా? అయితే మీరు నా యొద్ద దొంగిలితిరి. దేని విషయములో మేము నీ యొద్ద దొంగిలితిమని మీరందరు. పదియవ భాగమును, ప్రతిష్ఠార్పణలను ఇయ్యక దొంగలితిరని" దేవుడు వారికి చెప్పాడు (మలాకీ 3:8).

మానవుడు తన తలాంతులలోను, సమయములోను, పనిలోను దేవుని యొద్ద దొంగిలుచున్నాడని తరుచు చెప్పుదుము. దానిని సాధరణ విషయముగా మనం ఎంచుతాము. నేడు చాల మంది దేవుని యొద్ద దొంగిలుచున్నారు. అది అతితీవ్రమైన పాపము.

దేవుని యొద్ద దొంగిలుట

బైబిలులో ఆశ్చర్యకరమైన, హృదయాన్ని పరిశోధించే ప్రశ్నలు చాల యున్నాయి. దేవుడు ఏదెను వనమునకు వచ్చి "ఆదామా, నీవెక్కడవున్నావు?" అని అడిగిన ప్రశ్నలన్నిటికంటే "మానవుడు దేవుని యొద్ద దొంగిలునా ?" అనేది ఆశ్చర్యకరం.

యిది ఆలోచించదగిన ప్రశ్న. నిద్రపోతూ, నిర్లక్ష్యముగా యున్న ప్రజలను మేల్కొల్పుదానికి దేవుడు ప్రయత్నించారు. వారు తమ్మును గూర్చిన వాస్తవాలను తెలికోవాలని ఆయన కోరుచున్నారు. మానవుడు ప్రభుత్వము యొద్ద దొంగిలునా? అనేది ప్రశ్నకాదు. అనేకులు ప్రభుత్వాన్ని దోచుకొను చున్నారు, నిజమే. గాని ప్రశ్నయేమంటే మానవుడు దేవుని యొద్ద దొంగిలునా? యనునది.

అది అసంభవము అని అనుకొన వచ్చును. దేవుని యొద్ద ఎవడైనా ఎట్లు దొంగిలిస్తాడు? అని మనం అనుకొనవచ్చును. గాని "యెహోవా కన్నులు ప్రతిస్థలము మీద నుండును. చెడ్డవారిని మంచివారిని అవిచూచు చుండును" (సామెతలు 15:3). మీరు నా యొద్ద దొంగిలుచున్నారని దేవుడు చెప్పగానే ప్రజలు దిగ్భ్రాంతి చెందారు. వారి జవాబే దానికి రుజువు: "దేని విషయములో మేము నీ యెద్ద దొంగిలితిమని మీరందరు. పదియవ భాగమును ప్రతిష్ఠార్పణను ఇయ్యక దొంగిలితిరి. ఈ జనులందరు నా యొద్ద దొంగిలుచునే యున్నారు, మీరు శాపగ్రస్థులై యున్నారు" అని దేవుడు వారికి జవాబిచ్చారు (మలాకీ 3:8-9).

యూదులు దేవుని యొద్ద దొంగిలించిన విధానము :

పదియవ భాగము అర్పించకుండుటకు వారిచ్చిన సాకుయేమిటి? మాకు తెలయదని వారు చెప్పలేరు. చిన్ననాటినుండే దశమ భాగము దేవునికి అర్పించాలని వారికి చెప్పబడింది. అజ్ఞానము వలన నేడు అనేకులు ధారాళముగా ఇచ్చుటలేదు. అందు వలననే ఇచ్చుటను గూర్చి మనం ఎక్కువ తెలిసికోవాలి. ఈ అజ్ఞాన దశ నుండి మనం విడుదల పొందాలంటే మన సంఘాలలో ఇచ్చుటను గూర్చి ఎక్కువ బోధింపబడాలి. దేవుడు ఇకమీదట అజ్ఞానమును సహించరని మనం గ్రహించాలి. అజ్ఞానమువలననో, ఇష్టపూర్వకముగానో దేవునికియ్యవలసిన రీతిగా ఇయ్యకపోతే యూదులవలే మనం కూడ నశిస్తాము.

మేము పేదవారమని వారు సాకులు చెప్పలేదు. నేడున్నట్లే వారిలో కొందరు పేదలే. అయితే బీదవారైనందున ఇయ్యకుండా యుండలేము. నిజానికి స్వల్ప ఆదాయము గలవారే, హెచ్చు ఆదాయము గలవారికంటే, దేవుడు తమను అభివృద్ధి పరచిన కొలది ఎక్కువ ఇచ్చుచున్నారు. బీదలైనా ధనికులైనా అందరు ఇయ్యాలని దేవుడు కోరారు. "వారు వట్టి చేతులతో యెహోవా సన్నిధిని కనబడక, నీ దేవుడైన యెహోవా నీ కనుగ్రహించిన దీవెన చొప్పున ప్రతివాడును తన శక్తి కొలది ఇయ్యవలెను" (ద్వితీ 16:17). "నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండా మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" (1 కొరింథీ 16:2). అవును ప్రతివాడు ఇయ్యాలి.

దేవుని పనికి ఇయ్యవలెనని తెలిసియుకూడ ఇయ్యకుండా తమ చేతిని బిగబడితే మనుష్యులు దేవుని యొద్ద దొంగిలుదురు. మన సంకల్పాలన్నిటిలో దేవుని రాజ్యము మొదటయుండాలి. ఆయన రాజ్యమును అదమరిస్తే దేవుని యొద్ద దొంగిలినట్లే.

యూదులు దేవుని యొద్ద ఎందుకు దొంగిలారు?

వారు దేవుని ప్రేమించనందున, వారాయన దీవెనలను గూర్చి గ్రుడ్డివారయ్యారు. వారు దేవుని తిరిగి ప్రేమింపమరచిపోయారు. ఇచ్చుటకున్న ఆసక్తిని కోల్పోయారు. ప్రేమిస్తే ఇచ్చుటలో ఆనందముండును. ప్రేమ ఇయ్యలేనప్పుడు హృదయం బ్రద్దలగును. గాని ప్రేమ చచ్చితే, మనం యేమీ ఇయ్యలేము. నేనెంత తక్కువ ఇయ్యగలను? అని ప్రేమ అడుగదు. గాని నేనెంత ఎక్కువ ఇయ్యగలను? అని అడుగుతాది వారు తమ మందలోనుండి శ్రేష్టమైనవాటిని, మచ్చలేని వాటిని తీసికొని వచ్చేవారు

కాదు. గాని విలువలేని గ్రుడ్డిదానిని, కుంటిదానిని, బలహీనమైన దానిని తెచ్చేవారు. అలాగు చేయుటలో వారు దేవుని మహిమ పరచలేదు. వారికి దేవుడీలాగు చెప్పారు : "గ్రుడ్డిదానిని తీసికొని బలిగా అర్పించిన యెడల అది దోషము కాదా? కుంటిదానినైనను రోగము గలదానినైనను అర్పించినయెడల అది దోషముకాదా? అట్టివాటిని నీ యధికారికి నీవిచ్చిన యెడల అతడు నీకు దయచూపునా ? నిన్ను అంగీకరించునా? యని సైన్యములకు అధిపతియైన యెహోవా అడుగుచున్నాడు" (మలాకీ 1:8-9).

క్రీస్తు సంఘములో నేడు మనం ఈలాగేయున్నాము. మనం శ్రేష్టమైన వాటిని దేవునికి అర్పించకపోతే, దానిని దేవుడు అంగీకరించరు. సమస్తము యెహోవాదేయని మానవుడు అంగీకరించినప్పుడు దేవునికిచ్చుటలో మానవుడు సందేహించడు. భూమియు దాని సంపూర్ణతయు యెహోవావే. లోకమును దాని నివాసులును యెహోవావే (కీర్త 24:1). ఈలోకములో యున్నదంతా దేవునికే చెందుతాది. సమస్తము దేవునికే చెందును కనుక మన ఆదాయం అంతటిలోను మొదటి భాగాన్ని దేవునికే ఇయ్యాలి. కొందరు దురాశవలన దేవుని యొద్ద దొంగిలుదురు.

లోభత్వము ఘోరమైనపాపముగా క్రొత్త నిబంధన చెప్పుచున్నది. "ఇప్పుడైతే సహోదరుడనబడిన వాడెవడైనను జారుడుగాని, లోభిగాని, విగ్రహారాధకుడుగాని తిట్టుబోతుగాని త్రాగుబోతుగాని, దోచుకొనువాడుగాని అయియున్న యెడల, అట్టి వానితో సాంగత్యము చేయకూడదు, భుజింపను కూడదని మీకు వ్రాయుచున్నానని" అపొ.పౌలు చెప్పాడు (1కొరింథీ 5:11). "మీలో జారత్వమేగాని, యే విధమైన అపవిత్రతయేగాని, లోభత్వము గాని వీటి పేరైనను ఎత్తకూడదు, ఇదే పరిశుద్ధులకు తగినది" (ఎఫెసీ 5:3). "కావున భూమి మీదనున్న మీ అవయవములను అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను దురాశను విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపివేయుడి" (కొలస్స 3:5).

**దేవుని యొద్ద నేడు మనుష్యులు దొంగిలు విధానము:**

ఒకడు ప్రతి ఆదివారమున ఇయ్యవలసిన కానుక ఇయ్యక పోతే దేవుని యొద్ద దొంగిలును, ఒకడు 30 రూ.లు దేవునికి ఇయ్యవలసియుండగా, 5 రూ.లు మాత్రమే యిస్తే అతడు 25రూ.లు దేవుని యొద్ద దొంగిలించాడు. నేడు అనేకులు ఇటు

చేస్తున్నారు. మలాకీ రోజులలో కంటే నేటి స్థితి అధ్వాన్నముగా యున్నది.

దేవుని యొద్ద దొంగిలిస్తే "ఈ జనులందరు నా యొద్ద దొంగిలుచునే యున్నారు. మీరు శాపగ్రస్తులై యున్నారు"అని దేవుడు చెప్పుచున్నారు. దేవుడు అనాటి యూదులకు ఇట్లు చెప్పారు: "నా మందిరములో ఆహార ముండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసి కొనిరండి. దీని చేసి మీరు నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదను". "మీ పంటను తినివేయు పురుగులను నేను గద్దించెదను, అవి మీ పంటను నాశనము చేయవు, మీద్రాక్ష చెట్లు అకాల ఫలములను రాల్పకయుండునని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చు చున్నాడు. అప్పుడు మీరు అనందకరమైన దేశములో నివసింతురు గనుక అన్యజనులందరు మిమ్మును ధన్యులందురని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చు చున్నాడు" (మలాకీ 3:10- 12). విశాలముగా యిచ్చువారిని దేవుడెట్లు దీవించునో, ఇచ్చుటకు నిరాకరించువారిని కూడ ఆయన శపించును. ఒకడు తాను అభివృద్ధి జెందిన కొలది ఇయ్యకపోతే అది భయంకరము.

మీరు నన్ను శోధించండి, ధారాళముగా ఇయ్యండి, నేను మిమ్మును దీవిస్తానో లేదో చూడుడి యని దేవుడు తన ప్రజలకు చెప్పారు. నీవు దేవుని శోధిస్తావా? ఆకాశపు వాకిండ్లు విప్పి పట్టజాలనంత విస్తారముగా ఆయన నిన్ను దీవించనిస్తావా?

V.P - బ్లేక్

దేవుని రుజువులు -౨

# ఖగోళ శాస్త్రంలో దేవుని ఋజువు

## (Evidence of God in Astronomy)

ఈ విశ్వం కాస్మోస్ (Cosmos) అని పిలువబడింది. కోస్మోస్ అంటే క్రమము అని యర్థము.

ఈ విశ్వంలో యున్న క్రమాన్ని మనం ఎట్లు వివరించగలము? జ్ఞాన యుక్తమైన ప్రణాళిక వలన క్రమము కలుగును. ఒకనమూనా వలన క్రమము కలుగును. నమూనా యున్న చోట నమూనాకారుడుంటాడు. ఈ నమూనా కారుని దేవుడు అని బైబిలు పిలుచుచున్నది.

సూర్యుడు మధ్య తరగతికి చెందిన

ఒక నక్షత్రము, పాలపుంత (Milky way) అనే గేలాక్సీలో యున్న పదివేలకోట్ల నక్షత్రాలలో సూర్యుడు ఒకటి. పాలపుంత యొక్క విస్తీర్ణం ఎంత గొప్పదంటే, వెలుగు సెకనకు **300000** కిలోమీటర్లు (**186** వేల మైళ్లు) వేగముతో ప్రయాణించుచు, **100000** సంవత్సరములు ప్రయాణిస్తే దానిని దాటవచ్చును.

ఇటువంటి గేలాక్సీలు విశ్వంలో కోట్లను కోట్లున్నాయని శాస్త్రజ్ఞులు నమ్ముదురు. మన గేలాక్సీకి దగ్గరగా ఏంద్రోమేడ (Andromeda) యనే గేలాక్సీ యున్నది. అది పాలపుంతయొక్క కవలయని చెప్పుకోవచ్చును, గాని అది దాని కంటే రెండంతలు పెద్దది. అది భూమికి **22** లక్షల కాంతిసంవత్సరముల దూరములో యున్నది, ఈ విస్తీర్ణతను, దూరాన్ని ఊహించుకొనడం మానవ జ్ఞానమునకు కష్టమే.

ఈ విశ్వమంతటిలోను జీవనాధారయోగ్యముగా భూమి ఒక్కటే యున్నదని శాస్త్రజ్ఞులు అనేకులు భావిస్తారు. భూమియొక్క విస్తీర్ణత కరెక్టుగా యున్నది. సూర్యునినుండి అది కరెక్టు దూరములో యున్నది. సూర్యుడు కూడ కరెక్టు సైజులోనే యుండి, కరెక్టు గేలాక్సీలో యుండుటచే భూమి మీద జీవ ముండుటకు కారణమైయున్నది. వేరే ఎక్కడైనా జీవమున్నదనే రుజువు యేదీ లేదు.

**సరియైన నక్షత్రవీధి(The right Galaxy):**

పాలపుంత అనే నక్షత్ర వీధిఒక వర్తులాకారములోయున్న గేలాక్సీ. యిది గుండ్రముగా యుండి మధ్యలో ధార్మిక శక్తివలన ప్రకాశించుచు ఉబ్బెత్తుగా యుండును. పాలపుంత నక్షత్ర వీధిలో (Milky way Galaxy) మన సూర్య కుటుంబము సరియైన స్థానంలో యున్నది, సూర్యకుటుంబము పాలపుంత గేలాక్సీకి మధ్యలో యుంటే ధార్మికశక్తి వలన జీవమునాశనమగును. మరియు ఆకర్షణ శక్తి వలన సూర్యకుటుంబము చిన్నాభిన్నములగును సుడిగుండములా వర్తులాకారములో తిరుగుచయున్న ఈ గేలాక్సీలో క్షేమకరమైన ప్రదేశములోనే భూమి యున్నది. ఆసుడిగుండములో యున్న నక్షత్రములు భయంకరమైన శక్తితో విస్ఫోటమునకు గురియగుటచే దాని మధ్యలో యుండుట అతి ప్రమాదము.

ఈ విశ్వములో యున్న అనేక గేలాక్సీలలో నూటికి ఒక దానిలో మాత్రమే జీవనాధార స్థితిని కలిగి యుండ వచ్చునని కొందరు శాస్త్రజ్ఞులు నమ్ముదురు. మిగతా **99** శాతము జీవనాధారము కాని గ్రహములే. ఈ గేలాక్సీలలో సూపర్‌నోవా అనే బ్రహ్మాండమైన నక్షత్రములు ప్రతిచోట విస్ఫోటము జెందుచునే యున్నాయి.

మరికొన్ని గేలాక్సీలలో వివిధ వలయములలో నక్షత్రములు పరుగిడు చునే యుంటాయి. తేనెపట్టు చుట్టు తేనెటీగలు ఎట్లు పరిభ్రమిస్తు యుంటాయో ఈ నక్షత్రములు కూడ అట్లే. కొన్ని నక్షత్రములు గేలాక్సీ మధ్యలోని నిశీధ రంధ్రము (Black Hole) లోనికి పీల్చబడుచయున్నాయి. ఇటువంటి గేలాక్సీలలో ప్రాణముద్భవించడానికి అవకాశము లేనేలేదు, మన సూర్య కుటంబము సరియైన గేలాక్సీలో సరియైన స్థానములో యున్నది.

**సరియైన సూర్యుడు ( The Right Sun)**

సూర్యుని సైజు సరియైనది. జీవనాధారముగ భూమి యుండునట్లు దానిధార్మిక శక్తి, ఉష్ణోగ్రత సరియైనది, పాల పుంతలోయున్న నక్షత్రములలో 25 శాతం విపరీతమైన వేడిగా గాని, చల్లగా గాని యున్నాయి, భూమిపై సరియైన రసాయనిక ప్రక్రియను ప్రోత్సహించుటకుగాను, జీవనాధారముగ యుండుటకు గాను సూర్యుని నుండి వెలువడే ధార్మిక శక్తి సరియైనది.

సూర్యుని నుండి భూమికి యున్న దూరాన్ని బట్టి భూమి జీవన యోగ్యముగా యుండ వీలయినది. భూమి సూర్యునికి కొంచెము సమీపముగా యుంటే, అది చాల వేడిగా యుండును. భూమి పై నున్న నీరు అవిరియైపోయి శుక్ర (Venus) గ్రహమువలె జీవనాధారము కానిదైయుండును, భూమిగనుక సూర్యుని నుండి ఇంకొంచెము దూరములో యుంటే భూమిపైనున్న నీరంతయు శని (Saturn) గ్రహమువలె ఘనీభవించిపోయి, ప్రయోజన శూన్యమైనదగును.

ఆశ్చర్యకరంగా భూమిపై నీరు ద్రావకమువలె యుండునట్లు సూర్యుడు సరియైన దూరంలో యున్నాడు, మరియు జీవనానికి కావలసినంత వెలుగు, ఉష్ణోగ్రత నిచ్చునట్లు సూర్యుడు సరియైన దూరంలో యున్నాడు. భూమి 5 శాతం సూర్యునికి దగ్గరగాయున్నా, దూరముగా యున్నా, జీవన యోగ్యము కానిదగును.

**సరియైన చంద్రుడు ( The right Moon)**

చంద్రునిలో జీవనము లేదు గాని భూమిపై జీవముండుటకు చంద్రుడు సహాయము చేయును. చంద్రుడు కూడసరియైన పరిమాణము కలిగి భూమిచుట్టు తిరుగుచు, భూమితన కక్ష్యలో కొద్ది మాత్రము ఒరిగి తిరుగునట్లు సహాయపడుచున్నది.

భూమి తన ఇరుసు పై (axis) 23.5 డిగ్రీలు ఒరిగి యున్నది. అందువలన భూమిపై నాలుగు ఋతువులు కలుగునట్లును జీవము కొనసాగింపబడునట్లును అది

సహాయపడుచున్నది. మరియు భూమిపై సరియైన ఉష్ణోగ్రతయుండు నట్లు అదిసహాయపడుచున్నది. చంద్రుడుగనుక లేక పోతే, భూమి తన కక్ష్యపై అటు యిటు తిరుగుచుయుండును, తద్వారా వాతావరణములోను, ఉష్ణోగ్రతలోను విపరీతమైన మార్పులు సంభవించుచు యుండును.

చంద్రుని వలన సముద్రపు అలలు ఉద్భవించును. ఆ యలలు భూమిపై నున్న విస్తారమైన పోషకాలను సముద్రములోనికి తీసికొని వెళ్లి సముద్ర జీవుల కందించును. ఈ అలలు సముద్ర తరంగములు ప్రవహించుటకు దోహదపడును.

**ఉపరితలము పైనున్న నీరు, నేల సరియైన నిష్పత్తిలో యున్నవి (The right distributaion of water and Land)**

భూమి పైనున్న నీరు, నేల సరియైన నిష్పత్తిలో యుండుటచే భూమిపై సమతుల వాతావరణం ఉండి జీవన యోగ్యముగా యున్నది. సూర్యుని చుట్టు తిరుగుచయున్న భూమి యొక్క కక్ష్య(orbit) కొంచెము అండాకారముగ (elliptical) యున్నది, అంటే అది పరిపూర్ణ వర్తులాకారములో లేదు, ఒక్కోసారి భూమి సూర్యునికి దగ్గరగాను, కొన్నిసార్లు దూరముగాను యుంటాది. వేసవికాలంలో ఉత్తర అర్ధగోళమునకు సూర్యుడు దూరముగాను దక్షిణ అర్ధగోళమునకు దగ్గరగాను యుండును. అయితే ఉత్తరార్ధగోళములో నున్న వారికంటే దక్షిణార్ధగోళములో నున్న వారికి వేసవి యొక్క తాపము ఎక్కువ యుండునని మనం అనుకో వచ్చును, గాని అది అట్లుండదు. ఎందువలన ? భూమి పై నున్న నేల యొక్క ఎక్కువ మొత్తము ఉత్తరార్ధగోళములో యున్నది, నీరు యొక్క మొత్తము ఎక్కువ దక్షిణార్ధగోళము లో యున్నది.

భూమి సూర్యునికి దగ్గరగా యున్నప్పుడు దక్షిణార్ధగోళములోయున్న నీరు సూర్యుని వేడిని ప్రతిబింబించుచు, ఆతాపమును తాను కొంత పీల్చుకొనును, అట్లు తనలో ఇనుమడించుకొనిన వేడిని సముద్ర తరంగముల ద్వారా ఉత్తరార్ధగోళమునకు కొనిపోవును. అందువలన సంవత్సరము పొడుగునా, ఉష్ణోగ్రతలు భూమి అంతటిలోను సమతులముగా యుండును.

**సరియైన భ్రమణము (The right Spin):**

భూమి తన ఇరుసుపై సరియైన రీతిలో భ్రమణము కలిగియుండుటచే జీవము కొనసాగింపబడుచున్నది, భూమి బహునెమ్మదిగా భ్రమణము కలిగి యుంటే, దినముల యొక్క వ్యవధి ఎక్కువగుటచే, ఉష్ణోగ్రత హెచ్చుగా యుండి జీవముండుటకు అసాధ్య

మగును, మరియు రాత్రుల్లవ్యవధి ఎక్కువై జీవముండుటకు అతి శీతలమగును. భూమి తన ఇరుసుపై ప్రతి 24 గంటలకొకసారి తిరుగుచుండుట వలన ఉష్ణోగ్రత సానుకూలముగ యున్నది.

**సరియైనసైజు, సరియైనవాతావరణము:**

భూమి యొక్క సైజును బట్టి సరియైన పాళ్లలో అక్సిజన్, కార్బన్‌డయాక్సైడ్ మొదలగు వాయువులు మిశ్రమము చేయబడి సరియైన వాతావరణమున కనుకూలముగ యుండును, తద్వారా జీవము కొనసాగింపబడుటకు వీలగును. భూవాతావరణములో ప్రాణవాయువు 20 శాతం యున్నది. మానవ జీవనమునకు సరిగ్గా సరిపడినంతగా అది యున్నది.

భూమి చుట్టూ వాతావరణ వాయువుల వివిధ 26 పొరలున్నట్లు శాస్త్రజ్ఞులు కనుగొన్నారు, జీవమును కాపాడుటకుగాను ప్రతిపొర ప్రత్యేకరక్షణ కవచముగా పనిచేయును, ఉదాహరణకు, రోదసీనుండి పడుచున్న ఉల్కలు భూమికి చేరుకోక ముందు అకాశములో కాలిపోవును, మరియు భూమిచుట్టు యున్న ఓజోన్‌పొం (Ozone Layer) వలన సూర్యుని నుండి ఉద్భవించే మరణకరమైన అల్ట్రా వయొలెట కిరణములనుండి మనలను రక్షించుచున్నది. భూమి ఇప్పుడున్న దానికంటే సైజులో చిన్నగా యుంటే వాతావరణాన్ని కలిగియుండుటకు దాని భూమ్యాకర్షణశక్తి బలహీనమైనదిగా యుండును. భూమి గనుక పెద్దగా యుంటే దాని బలమైన అకర్షణశక్తి వలన భూమి యొక్క ఉపరితలమంతయు నుతివెత్తగా చేయబడి యుండును. కొండలు పర్వతములు ముక్కలైపోయి భూమిపై రెండు కిలోమీటర్ల ఎత్తువరకు నీరు నిలిచి యుండును.

**సరియైనయంత్రము (The right Engine):**

భూమి కొక యంత్రమున్నదని తెలిసికొంటే నీకు ఆశ్చర్యముగా యుండును, భూమి యొక్క అంతార్భాగములో ధార్మిక శకిగల పదార్థములగు పొటాసియం - 40, యురేనియం - 235, యురేనియం - 238 మొదలగు వాటి వలన ఉష్ణోగ్రత జనింపజేయబడును. భూమ్యాంతర్భాగము చుట్టుద్రావక రూపములో యున్న ఇనుము భూమి యొక్క శక్తివంతమైన అయస్కాంతమైదానమును కలుగ జేయుచున్నది.

భూమియొక్క అయస్కాంత మైదానము జీవమునకు అతి ప్రాముఖ్యము. సూర్యునిలో సంభవించు తుఫానుల వలన విద్యుత్‌చ్ఛక్తితో నింపబడిన అణువులు భూమిపైకి చెల్లా

ఏమరుగా వచ్చిపడును. గాని భూమి యొక్క అయస్కాంతమైదానము అదృశ్యమైన కవచమువలె నుండి మరణకరమైన ఆధార్మిక శక్తి నుండి కాపాడును. సూర్యుని నుండి వెలువడిన ధార్మిక అణువులు భూమియొక్క అయస్కాంత పరిధిని తాకినప్పుడు ఉత్తరాకాశములో ఆశ్చర్యకరమైన రంగులు నాట్యమాడును! ఈ రంగులదృశ్యమును (Aurora Borealis) 'ఉత్తర కాంతులు' అని పిలుచుదురు.

**సరియైన గ్రహములు (The right Planets):**

మన సూర్యకుటుంబములో యున్న బ్రహ్మాండమైన గ్రహములు భూమిని ఉల్కాపాతములనుండి, తోకచుక్కలనుండి రక్షించును. భూమి వైపునకు వచ్చుచున్న ఈ పెద్ద వస్తువులు, బుధుడు, వరుణుడు, అంగారకుడు, శని మొదలగు గ్రహముల ఆకర్షణ శక్తివలన మన నుండి వేరేదిశకు మళ్లించబడును.

**నీటిసరఫరా చేయు సరియైన పద్ధతి (The right water Transportation system):**

ప్రతిజంతువు ప్రతి మొక్క కూడ జీవించాలంటే నీరు అవుసరం, నీరు లేకపోతే జీవము గల ప్రతిదీ మరణించును. అయితే సముద్రమునకు దూరముగా అనేక చెట్లు, వృక్షములు కూడ జీవించుచున్నవి. అదెట్లు?

నేల మీదనున్న మొక్కలు, జంతువులకు వర్షము, మంచు రూపముగా సముద్రముతో నున్న జలములు కొనిపోబడుచున్నందున అవి బ్రదుకు చున్నవి. నదులపైనను, సముద్రము పైనను బడిన సూర్యరశ్మి వలన నీరు ఆవిరియై మేఘమువలె పైకిలేచును. అమేఘములు గాలి వలన భూమి అంతట కొనిపోబడును. మేఘములలో నున్న ఆవిరిచల్లబడినప్పుడు నీటిబిందువులుగామారి వర్షముగానో, మంచుగానో హిమము గానో భూమి మీదపడును. వర్షము, మంచు భూమిమీదపడు నప్పుడు వాతావరణములోయున్న నైట్రోజన్‌ను కూడ తీసికొనివచ్చి భూమిని సారవంతముగా చేయును.

నీరు సరఫరా చేయబడు ఈ విధానము తెలియనిరీతిగా సంభవించినదా? అది కడు జాగరూకతతో చేసిన సంకల్పమును తెలియజేయుట లేదా? అదంతయు జ్ఞానియైన సృష్టికర్తచే సంకల్పించబడలేదా ?

బైబిలు ఇట్లు చెప్పుచున్నది: "గాలి దక్షిణమునకుపోయి ఉత్తరమునకు తిరుగును; ఇట్లు మరల తిరుగుచు తన సంచారమార్గమున తిరిగి వచ్చును, నదులన్నియు సముద్రములో

పడును,అయితే సముద్రము నిండుట లేదు; నదులు ఎక్కడనుండి పారివచ్చునో అక్కడికే అవి ఎప్పుడును మరలిపోవును" (ప్రసంగి 1:6-7). ఆ నీరు వర్షముగానో,మంచుగానో నేల మీదికి మరల మరల వచ్చును. జీవము కొనసాగింపబడుచు యుండును.

"ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది" (కీర్తన 19:1).

"సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది" (యెషయా 6:3).

ముగింపు

జీవముండుటకు అవసరమైన పరిస్థితులన్నియు భూమిపై సమ్మేళన మైనవి, భూమి సరియైన నక్షత్ర వీధిలో సరియైన స్థానములో యున్నది. అదిసరియైన వాతావరణము కలిగి సరియైన సైజులో యున్నది. అది తన ఇరుసుపై సరియైన వేగముతోనే పరిభ్రమించుచున్నది. దానికున్న సరియైన ఒకే ఒక చంద్రుడు దానిచుట్టు తిరుగుచు సరియైన సైజులో యుండి సరియైన ఉష్ణోగ్రత, ధార్మికశక్తినిచ్చుచు భూమినుండి సరియైన దూరంలో యున్నాడు. భూమి మిగతాగ్రహాలవలన పరిరక్షింపబడుచు, సరియైన నీటిసరఫరా విధానమును కలిగియున్నది. ఇవన్నియు ఆలోచిస్తే మనం నివసించుట కనుకకూలముగా వీటన్నిటిని సమ కూర్చినవారెవరో ఒకరున్నారని గ్రహించుకోగలము.

మనుచుట్టూ యున్న నమూనా లనుబట్టి మనకు గొప్ప రుజువులున్నాయి. సర్వజ్ఞానియైన దేవుడు ఈ క్రమమునంతా సృష్టించెనని నమ్ముట అమోదయోగ్య మైనది, ఈ విశ్వం దానికదే ఎట్లు సృష్టించుకోగలదు ?

- రిచర్డ్ ఏడీ

# యేసుకాలము నాటి యూదుల మత శాఖలు

(Jewish Sects of Jesus time)

మొదటి శతాబ్దములో యూదులు నేటి క్రైస్తవులవలె శాఖలై విడిపోయియుండిరి. సిద్ధాంతములలోను ఆచరణలోను వారు వివిధశాఖలుగా నుండిరి. గాని యేసు మాత్రం ఏ శాఖలోను లేరు, వారిని సమర్థించలేదు.

ఆనాటి యూదుల శాఖలుద్భవించడం అయానాశాఖలలోని ప్రత్యేకతలను గ్రహించుకోవాలంటే, నిబంధనల మధ్య కాలములో జరిగిన సంఘటనల నెరుగుట ముఖ్యము. అంటే పాతనిబంధనలో ఆఖరి పుస్తకము వ్రాయబడిననాటి నుండి క్రీస్తు ఈ లోకములోఅవతరించిన వరకు యున్న సమయం అది. యూదాజనాంగము మత పరముగాను, రాజకీయముగాను కూడ పలుమార్పులకు గురియైనది. తరచు మారుచున్న రాజకీయ వాతావరణమును బట్టి వారు తమ మతపరమైన గుర్తింపును తిరిగి స్థాపించుకోడానికి యత్నించు చుండిరి.

ఆ కాలములో ఆత్మావేశము గల ప్రవక్తలు, లేఖకులు లేనందున, యూదా జనాంగముకు మోషే ధర్మశాస్త్ర జ్ఞానమును, ఆచరణను పునరుద్ధరించ దానికి వారు ప్రయత్నము చేసారు. ఈ ప్రయత్నములో శాస్త్రులు ఎక్కువ ప్రాధాన్యత పొందిరి. ఏలయనగా వారు లేఖనములను చేవ్రాతతో కాపీ చేయుచు, ధర్మశాస్త్ర జ్ఞానము కలిగియుండి ప్రజలను వాక్యములో తిరిగి విద్యావంతులుగా చేసేవారు. కొంతకాలము గడుచుసరికి శాస్త్రులు విద్యావేత్తలై ధర్మశాస్త్ర విషయములలో ప్రవీణులైరి. ధర్మశాస్త్రము నవలంబించుటను గుర్చివారు వక్కాణించిరి. మరియు జీవితంలో ప్రతి చిన్న విషయానిని ధర్మశాస్త్రమును బట్టి వీక్షించేవారు. తరచు దానికి క్రొత్త సంగతులు చేర్చేవారు. తత్ఫలితముగా లిఖితపూర్వకమైన ధర్మశాస్త్రముతో (Oral Law) వాక్పూర్వక ధర్మాశాస్త్రము కూడ ఉద్భవించెను.

నిబంధనల మధ్యకాలములో సంభవించిన రాజకీయ సంఘటనలు యూదుల ఆలోచన సరళిపై గొప్ప ప్రభావము చూపెను. అలెగ్జాండరు చక్రవర్తి ప్రవేశపెట్టిన గ్రీకు సంస్కృతి అందులో ముఖ్య భాగమైయుండెను. అతడు గొప్ప భూ భాగాములను జయించుటయేగాక, ఆయా ప్రజల పద్ధతులను సంస్కృతులను గ్రీకు

పద్ధతులు గాను సంస్కృతిగాను మార్చివేసెను.

**పరిసయ్యులు**

యేసు కాలములో యున్న గుంపులలో మొదట పరిసయ్యులను గమనించుదాం. పరిసయ్యుడు అనగా ప్రత్యేకపరచబడిన వాడని యర్ధము. పరిసయ్యులలో శాస్త్రులు, మోషే ధర్మశాస్త్రమునకు, వాక్పూర్వక సంప్రదాయములకు పూర్తిగా కట్టుబడియున్నవారు ఉండేవారు. గ్రీకు సంస్కృతిని ప్రవేశపెట్టుటవలన అది యూదుల నమ్మకత్వాన్ని కలుషితం చేయునని వారు తలంచేవారు. అందువలన ప్రజలు విదేశీ శక్తులను ఎదిరించాలని, మోషే ధర్మశాస్త్రమునకు పారంపర్యాచారములకు పూర్తిగా కట్టుబడి యుండాలని వారు బోధించేవారు.

ఇతరులతో సమానమైన కొన్ని నమ్మకములు వారికి వుండేవి. ఉదా: దేవదూతల ఉనికిని, మృతుల పునరుత్థానమును వారునమ్మేవారు (అపో.కా. 23:8). అయితే వారి మతఛాందస్యము వలన ధర్మశాస్త్రమును వీరి పనిచేసేవారు. మత్తయి 15లో తన శిష్యులు చేతులు కడుగుకొనకుండ భోజనం చేయుచున్నారేమియని వారు యేసును ప్రశ్నించారు. వారి ప్రశ్న నిజానికి ఆరోగ్య సూత్రమును గూర్చి కాదు. యేసు వారికిట్లు జవాబిచ్చారు. "మీరు ను మీ పారం పర్యాచారము నిమిత్తమై దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించుచున్నారు? మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్ధకము చేయుచున్నారు. మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్ధముగా ఆరాధించుచున్నారు" (మత్తయి 15:4-9). యేసు ఒక పరిసయ్యుడు కాదు. దేవుని వలనకలుగని ఆజ్ఞలకు తాను గాని, తన అనుచరులు కాని బద్ధులు కాకుండుటకు ఆయన చూచెను. పారంపర్యాచారములను దేవుని వాక్యముతో సమానముగా ఎంచుటయే పరిసయ్యుల లక్షణము.

**సద్దూకయ్యులు**

సద్దూకయ్యులు గుంపులో ముఖ్యముగా ధనవంతులును, యాజకులును వుండేవారు. వీరు మోషే ధర్మశాస్త్రమును గౌరవించేవారు గాని పరిసయ్యుల పారంపర్యాచారములను తిరస్కరించేవారు. అందువలన ఈ రెండు గుంపుల మధ్య గొప్ప విభేదముండేది. మరియు సద్దూకయ్యులు గ్రీకు సంస్కృతిని ఆహ్వానించారు, విదేశీయుల స్నేహము కొరకు అవుసరమయితే ధర్మశాస్త్రాన్ని ప్రక్కన బెట్టేవారు. వారు

మతము కంటే రాజకీయము కొరకు ఆసక్తిగలవారు. రాజకీయ లబ్ధికొరకు ధర్మశాస్త్రాన్ని ధిక్కరించేవారు.

యేసు తానే క్రీస్తునని చెప్పుకొనే వరకు సద్దూకయ్యులు ఆయనను పెద్దగా పట్టించుకోలేదు. తానే మెస్సీయనని యేసు చెప్పుకొనగానే, పరిసయ్యులు ఆందోళన జెందారు. ఏలయనగా రోమీయులు ఈ "యూదుల రాజును" సహించరు గనుక వారి రాజకీయ పరిస్థితి తారుమారు కాగలదు.

యేసు తాను మెస్సీయను అని చెప్పుకొనే వరకు సద్దూకయ్యులు యేసును గూర్చి ఆసక్తిలేనివారు. యేసు ఒక సద్దూకయ్యుడు కాదు. మానవులతో సహవాసము కొరకు ఆయన దేవుని ఆజ్ఞను ఎన్నడు ఉపేక్షించరు. ఆయన ఉద్దేశ్యము ఆత్మీయముగాని రాజకీయ ముకాదు, ఇహసంబంధం కాదు.

**జెలోతేలు**

యూదులలో మూడవ గుంపు జెలోతేలు. వారిని యూదా జాతీయపార్టీ అని మనం చెప్పుకోవచ్చును. క్రీ॥పూ॥ 63లో రోమీయులు యూదయను పాలించక ముందు యూదులు కొంతమట్టుకు స్వాతంత్ర్యము ననుభవించిరి. స్వాతంత్ర్యము పొంది, దానిని పోగొట్టుకొనుటచేతను, పరిసయ్యుల పవిత్ర నిష్ఠ వలనను అనేకులు మెస్సీయ వచ్చి విదేశీపాలన నుండి వారిని విముక్తి చేయుననే భావన కలిగియుండిరి. స్వాతంత్ర్యము కొరకు నిష్ఠతో పోరాడే వారిలో నుండే మెస్సీయ వచ్చునని కొందరు యూదులు భావించిరి.అట్టివారే జెలోతేలు.

కాలము గడుచుకొలదీ ఈ జెలోతేలు స్వాతంత్రము కొరకు హింసాత్మకముగా తయారయ్యారు. రోమీయులను పారద్రోలడానికి వారు హింసనొక సాధనముగా ఎంచుకొన్నారు. యేసుతో సిలువ వేయబడిన ఇద్దరు దొంగలు, విడుదల పొందిన బరబ్బా కూడా జెలోతేలే. యేసు యొక్క అపోస్తలులలో ఒకడైన జెలోతే అనబడిన సీమోను వున్నాడు.

యేసు ఒక జెలోతే కాదు. భౌతిక రాజుగా ఆయనను ప్రతిష్ఠించుటకు ప్రజలు చేసిన ప్రయత్నాలతో ఆయన ఏకీభవించలేదు (యోహాను6). తదుపరి ఆయన రాజ్యము ఇహలోక సంబంధమైనది కాదని యేసు పిలాతుకు కూడ చెప్పారు (యోహాను 18:36).

మొదటి శతాబ్దములో యూదుల లో ఇంకా గుంపులుండేవి. గాని క్రొత్త నిబంధనలో పెక్కుసార్లు పైన చెప్పబడిన మూడు గుంపులు తరచు కనబడతాయి. యూదుల కొక భావస్వారూప్యాన్ని చ్చుటకు ఈ గుంపులు సహాయపడ్డాయి.

యేసు ఈ గుంపులలో దేనికీ చెందినవాడు కాదు. పరిసయ్యులు దేవుని ధర్మ శాస్త్రముకు కలుపుటను ఆయన వ్యతిరేకించారు. లోకసంబంధ లాభము కొరకు సద్దూకయ్యులు ఉపేక్షించుచున్న ధర్మశాస్త్రాన్ని ఆయన పైకెత్తారు. జెలోతేలు కాక్షించుచున్న లోక సంబంధ రాజ్యమును స్థాపించుటకు ఆయన రాలేదు.

అయితే యేసు ఎవరు? ఆయన ఒక యూదుడు. ధర్మశాస్త్రాన్ని ఆయన పరిపూర్ణముగా పాటించారు. దేవుడు బంధించని చోట ఆయన బంధించలేదు, దేవుడు విడిచిపెట్టనిచోట ఆయన విడిచిపెట్టలేదు. "నన్ను పంపిన వాడు నాకు తోడైయున్నాడు ; ఆయన కిష్టమైన కార్యము నేనెల్లప్పుడు చేయుదును గనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్ట లేదని" ఆయన చెప్పెను (యోహాను 8:29).

సంఘములో నేడు ఆధునిక పరిసయ్యులువలె పనిచేయువారున్నారు. దేవుడు బంధించని సంగతులు వారు ప్రజలపై బంధిస్తారు. మానవ చట్టాలను సువార్తకు అంటగట్టి వాటికి లోబడాలంటారు. అదే రీతిగా ఆధునిక సద్దూకయ్యులు కూడ సంఘములో యున్నారు. కొందరు ఈలోక సాంగత్యము కొరకు దేవునిని, వాక్యాన్ని ప్రక్కన బెట్టి తమకిష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తారు. సువార్తను నిర్లక్ష్యము చేస్తు దానిని వారికి జ్ఞాపకము చేయువారిని సంకుచిత స్వభావము గలవారంటారు. మరల, యేసువచ్చి యెరూషలేములో తన సింహాసనము మీద వుండి ఈ భూమిని పాలిస్తారనే జెలోతేలు మన మధ్యలేకపోలేదు.

మనం ఈ గుంపులలో చేరక యేసు వలె దేవునికి మాత్రమే చెందిన వారముగా యుండాలి. క్రైస్తవులుగా మాత్రమే యుండాలి. ఆయన చిత్తాన్ని జరిగించుటకు సిద్ధ మనస్సు కలిగియుండాలి. "ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నామాటగైకొనును. అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును. మేము వాని యొద్దకు వచ్చి వాని యొద్ద నివాసము చేతుము. నన్ను ప్రేమింపనివాడు నా మాటగైకొనడు" అని అందుకే యేసుచెప్పెను (యోహాను 15:23).

– రిక్ బ్రమ్ బేక్

# దేవుడు పక్షపాతియా ?

## (Is God a Respector of Persons ?)

"పేతురు నోరు తెరచి ఇట్లనెను - దేవుడు పక్షపాతికాడని నిజముగా గ్రహించియున్నాను; ప్రతిజనములోను అయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని అయన అంగీకరించును" (అపో.కా. 10:34,35).

దేవుడు పక్షపాతా? కాదా? పరిశుద్ధాత్మ ప్రేరణతో మాట్లాడుచు పేతురు, దేవుడు పక్షపాతి కాదని చెప్పుచున్నాడు. నిజమే భూమి మీద మనం పక్షపాతులమైయున్నట్లు దేవుడు పక్షపాతికాడు. ఒక మనుష్యుని యొక్క వర్ణము, ధనము, విద్య, సాంఘికస్థాయి మొదలగు వాటిని విచక్షణ చూపించదు. "మనుష్యుడు లక్ష్య పెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు..... మనుష్యులు పై రూపమును లక్ష్యపెట్టదురుగాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును" (1 సమూయేలు 16:7). అయితే దేవుడు ఒకరకమైన ప్రజలను లక్ష్యపెట్టును, అయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని అయన లక్ష్యపెట్టును.

నోవహు కాలమునాటి జనసంఖ్య మూడు బిలియన్లుండ వచ్చునని కొందరు అంచనా వేసారు. వారందరిలోను ఓడను నిర్మించుటకు దేవుడు నోవహును ఎంచుకొన్నాడు. అప్పుడు భూమి మీద నున్న దుష్టులందరిని నాశనము చేయుటకు దేవుడొకగొప్ప జల ప్రళయాన్ని పంపించారు. నోవహు అతని కుటుంబము దేవుడు చెప్పినరీతిగా ఓడలో ప్రవేశించినందున మానవ జాతి అంతటిలోను వారే రక్షింపబడిరి. ఇక్కడ దేవుడు పక్షపాతము చూపాడా ? లేదు, గాని దేవుడు ఒక రకమైన ప్రజలను లక్ష్యపెట్టడు: "అయితే నోవహు యెహోవా దృష్టియందు కృపపొందిన వాడాయెను....నోవహు నీతిపరుడును తన తరములలో నిందారహితుడునై యుండెను. నోవహు దేవునితో కూడ నడిచినవాడు" (అది 6:8,9).

అనేక జనాంగములకును, ఇశ్రాయేలు జనాంగమునకును అబ్రాహామును తండ్రిగా ఎంచుకొన్నప్పుడు దేవుడు పక్షపాతముచూపించాడా? మిగిలిన వారందరి పైగా దేవుడు అబ్రాహామును ఎందుకు ఎంచుకొన్నాడు? దీనికి జవాబు అదికాండము 18:19లో కనబడుచున్నది: "అబ్రాహామును, తన తరువాత తనపిల్లలును తన యింటి వారును నీతి న్యాయములు జరిగించుచు, యెహోవా మార్గమును గైకొనుటకు అతడు వారి కాజ్ఞాపించినట్లు నేనతని ఎరిగియున్నానని" దేవుడు చెప్పుచున్నాడు.

దావీదును ఇశ్రాయేలు రాజుగా ఎంచుటలో దేవుడు పక్షపాతము చూపించాడా? ఆ కాలములో ఇశ్రాయేలులో నున్న వారందరిని విడిచి దేవుడు దావీదునే ఎందుకు ఎంచుకొన్నాడు? దావీదు "తన చిత్తానుసారమైన మనస్సు గలవాడని" దేవుడెరుగును గనుక అతనిని ఎంచుకొన్నాడు (1 సమూ 13:14; అపో.కా. 13:22).

తార్సువాడైన సౌలు ప్రభువు యొక్క శిష్యులను బాధించుటయు హత్యచేయుటయు కొనసాగిస్తున్నాడు (అపో.కా. 9:1). అయినను ఈ మనుష్యునికి పునరుత్థానుడైన క్రీస్తు దమస్కు మార్గములో కనబడుటకు ఎంచుకొన్నాడు. ప్రతివానికి కనబడడానికి సౌలు యేమి చేయాలో పోయి అతనికి చెప్పుమని ప్రభువు అననీయను అతని దగ్గరకు పంపాడు, "నీవు వెళ్లుము, అన్యుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల ఎదుటను నా నామము భరించుటకు ఇతడు నేనేర్పరచుకొనిన సాధనమై యున్నాడు" అని ప్రభువు చెప్పాడు (అపో.కా. 9:15). సౌలు ఎందుకు ఎంచుకోబడ్డాడు? సమర్పించుకొనిన అతని ప్రవర్తనను బట్టి దేవుడతని ఎంచుకొన్నాడు. కొన్ని సంవత్సరాల తరువాత, ఈ మనుష్యుడే ఇట్లు వ్రాసాడు: "పూర్వము దూషకుడను హానికరుడనైన నన్ను తన పరిచర్యకు నియమించి నమ్మకమైన వానిగా ఎంచినందుకు నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తు యేసుకు కృతజ్ఞుడనై యున్నాను. తెలియక అవిశ్వాసము వలన చేసితిని గనుక కనికరింపబడితిని. మరియు మన ప్రభువుయొక్క కృపయు క్రీస్తుయేసు నందున్న విశ్వాసమును ప్రేమయు అత్యధికముగా విస్తరించెను. పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది. అట్టి వారిలో నేను ప్రధానుడను " (1తిమో 1:12-15).

వీటిని బట్టియు మరియు అనేక లేఖనములను బట్టియు దేవుడు పక్షపాతి కాడు, గాని, మానవులలో ఆయన కిష్టమగు లక్షణముల నాయన లక్ష్యపెట్టువాడని మనము గమనించ గలము. నీ వెట్టి లక్షణములను గలిగినవాడవు ? ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని ఆయనఅంగీకరిస్తాడు. నీజాతి, కులము,రంగు, ఆర్థికస్థితిఎట్లున్నను, నీవాయనకు భయపడి లోబడి నడుచుకొనుచున్న యెడల ఆయన నిన్ను తప్పక అంగీకరిస్తాడు.

- రానీ లోవే.

# ప్రకటన గ్రంథము
# ఉపదేశ మాలిక
# ఇప్పుడు లభించుచున్నది

200 పేజీలతో అందమైన కవర్‌తో ముద్రించబడి యున్నది.

ఒక్కొక్క కాపీ 50/- రూ॥లు మాత్రమే

పోస్టేజీ 10/- రూ॥లు

ప్రకటన గ్రంథ ఉపదేశమాలికవలయు వారు దిగువ చిరునామాకు **M.O.** పంపి దానిని పొందవచ్చును.

*Satya Vani*

7-9-35, Sambamurty Street

Kakinada - 533 004

Ph: 0884- 2363722

# సంక్షిప్త వార్తలు

2009 ఆగస్టు 20వ తేదీనాడు రిక్కీ గూటం గారు సతీసమేతముగాను,వారి కుమారుడు జస్టన్ గూటం గారి తోను బయలు దేరి అమెరికా క్షేమముగా చేరుకొనిరి. అక్కడ ఇంచుమించు మూడు నెలలుపాటు ఉండి ఆయా సంఘములో వాక్యపరిచర్య చేయుదురు.వారి క్షేమము కొరకు,ఆరోగ్యము కొరకు ప్రార్థించ మనవి.

ఆగస్టు 9వ తేదీ ఉదయం విజయనగరం జిల్లా చీపురుపల్లి ఏరియలో ప్రభువు పనిని గొప్పగా చేసిన సువార్తికుడు యమ్.పాల్‌రాజు గారు ప్రభువు నందునిద్రించిరి.

19 వ తేదీనాడు స్మారక కూటము జరిగెను.వందలాది ప్రజలు హాజరై ఆయన చేసిన సువార్త పనిని శ్లాఘించిరి.పాల్‌గారి కుటుంబమునకు ఆదరణ కలుగునట్లు ప్రార్థించమనవి.

ఆగస్టు 16వ తేదీ ఆదివారం కృష్ణాజిల్లా నందిగామలో పనిచేయుచున్న సువార్తకులు గద్దం మార్కు గారు ప్రభువునందు నిద్రించిరి.ఆయన మంచి వాక్యోపదేశకుడే గాక,గ్రంథకర్త కూడాను. 26 వ తేదినాడు స్మారక కూటము ఏర్పటు చేయబడెను.మార్కుగారు విడచి వెళ్లి[illegible] కుటుంబము నిమిత్తము కొరకు సంఘము నిమిత్తము కొరకు ప్రార్థించమనవి.

RNI Regd. No. 6997/98
Postal Regd. No. AP/KD-02/2009-2011

To

From:

**SATYA VAKKU**

**P.O. Box 80, Kakinada - 533 001**

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 004